జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 104 | ఆదివారం 7 సెప్టెంబరు – 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## ఇండియా కూటమి మధ్య కుదిరిన సీట్ల పంపకాలు



పాట్నా: సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్):బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలపై విపక్ష 'ఇండియా' కూటమి మధ్య అవగాహన కుదిరింది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ నివాసంలో శనివారంనాడు జరిగిన సమావేశంలో ఈ మేరకు భాగస్వామ్య పక్షాల మధ్య ఒక అవగాహన కుదిరినట్టు పార్టీ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఇండియా' కూటమి కింద పశుపతి కుమార్ పరస్ సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ జారా?ండ్ ముక్తి మోర్చా కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి.

2 లో

## సీఎం రేవంత్‌రెడ్డితో మహేష్ గౌడ్ అత్యవసర భేటీ..



హైదరాబాద్, సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఇవాళ(శనివారం) మర్యాదపూర్వకంగా కలిశారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డితో మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. ఇద్దరు నేతలు పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను అభినందించారు సీఎం రేవంత్‌రెడ్డి.మరోవైపు.. ఈ నెల(సెప్టెంబరు) 8వ తేదీన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరుగనుంది. సోమవారం ఉదయం 11 గంటలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు కానున్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్‌లు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, జై బపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కోసం వేసిన కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధులు, జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొననున్నారు.

## రూ. 2.32 కోట్లు పలికిన రాజేంద్రనగర్ గణేశ్ లడ్డూ.!




హైదరాబాద్, సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్): వినాయక చవితి అంటే చాలు హైదరాబాద్‌లో జరిగే శోభాయాత్రలు, లడ్డూ వేలం పాటలే ఎక్కువగా గుర్తొస్తాయి. ఇక వినాయక లడ్డూ అంటే స్పెషల్‌గా చెప్పాల్సిన అవసరం లేదు. అందరికీ బాలాపూర్ గణేశ్ లడ్డూ మాత్రమే గుర్తుకు వస్తుంది. ఎందుకంటే దశాబ్దాల కాలం నుండి బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంలో రికార్డు స్థాయిలో ధర పలకుతూ వస్తుంది. అయితే, ఈ సారి మాత్రం రాజేంద్రనగర్‌లో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట.. బాలాపూర్ గణేశ్ లడ్డూ చరిత్రను తిరగరాసింది. ఏకంగా రూ.2.32 కోట్లకు వేలం పాట పలికి రికార్డుగా నిలిచిందని సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఖైరతాబాద్ గణేశ్ ఎంత ఫేమసో, బాలాపూర్ గణేశ్ లడ్డూ అంత ఫేమస్.. బాలాపూర్‌లో గత కొన్ని దశాబ్దాలుగా లడ్డూ వేలం పాట ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ వచ్చింది. అయితే, ఇటీవలి కాలంలో హైదరాబాద్‌కు చెందిన ఇతర ప్రాంతాలు కూడా లడ్డూ వేలంపాటలతో ప్రధాన ఆకర్షణగా మారుతున్నాయి.

## హైదరాబాద్‌లో ప్రశాంతంగా గణనాథుల నిమజ్జనం..



హైదరాబాద్, సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్): నగరంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరుగుతోందని రాష్ట్ర డీజీపీ జితేందర్ చెప్పారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో అన్ని చోట్ల నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోందన్నారు. గణనాథుల నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్‌లో మూడు కమిషనరేట్ల పరిధిలో ప్రత్యేక బలగాలు మోహరించాయని తెలిపారు. రాష్ట్రంలో ఎంతో కీలకమైన ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని డీజీపీ జితేందర్ చెప్పారు. బాలాపూర్ గణపతి శోభాయాత్ర ప్రారంభమైందని.. నాలుగు గంటల్లోపు బాలాపూర్ వినాయకుడి నిమజ్జనం పూర్తవుతుందని డీజీపీ వివరించారు.

మిగతా 2లో...

### కేసీఆర్ ప్రభుత్వంపై

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2 లో


వనపర్తి జిల సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్):సెప్టెంబరు6 (ఆంధ్రజ్యోతి): కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. ఇవాళ(శనివారం) వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్‌కు అస్వస్థత..




2 లో


## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు



పెద్దపల్లి, సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్): కేంద్ర ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేయని కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు సరిపడా యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు.

మిగతా 2లో...

## వెళ్లిరా..వినాయకా



మంచిర్యాల సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్): ఆది దేవుడు వినాయకుని నిమజ్జనం శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో వైభవంగా జరిగింది. ముందుగా వినాయక మండపాలు, దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకం గా అలంకరించిన వాహనాల్లో గణనాథుడి శోభాయా త్రను డప్పుచప్పుళ్ల మధ్య నిర్వహించారు. శోభాయా త్రలో మహిళలు, చిన్నారులు, యువకులు నృత్యాలు చేస్తూ అలరించారు.

2 లో

మొదటి పేజీ తరువాయి

# ఇండియా కూటమి మధ్య కుదిరిన సీట్ల పంపకాలు

రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు, వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)లతో పాటు ఆర్జేఎల్‌జేపీకి కూడా సీట్లు కేటాయింపు జరుగుతుంది. ఆర్జేడీ తమ కోటా నుంచి జేఎంఎంకు సీట్లు కేటాయిస్తుంది. అహ్లాదకరమైన వాతావరణంలో సమావేశం జరిగిందని, సీట్ల పంపకాలపై భాగస్వామ్య పార్టీలు ఒక విస్తృత అవగాహనకు వచ్చాయని సమావేశానంతరం బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ రామ్ తెలిపారు. గత ఎన్నికల్లో జరిగినట్టు కాకుండా కాంగ్రెస్, ఇతర పార్టీలు తమకు గట్టి పట్టున్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతాయని చెప్పారు. ఈసారి 'ఇండియా' కూటమి కొత్త భాగస్వాములు కూడా చేరడంతో ప్రధాన భాగస్వామ్య పార్టీలు సీట్ల విషయంలో కొంత రాజీపడాల్సి రావచ్చని అన్నారు. ఆర్ఎల్‌డీ, కాంగ్రెస్ మధ్య సీట్లపంపకాల్లో గొడవలు ఉన్నాయన్న ఊహాగానాలను ఆయన కొట్టేశారు. రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' గ్రాండ్ సక్సెస్ అయిందనీ, అంటే దాని అర్థం ఇతర పార్టీలు కాంగ్రెస్‌కు తమ సీట్లు త్యాగం చేయాలని కాదని అన్నారు. కాగా, ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఉన్నత స్థాయిలో మరో సమావేశం జరగవచ్చని, రాబోయే రెండు వారాల్లో సీట్ల పంపకాల ఒప్పందంపై లాంఛన పూర్వకంగా ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయని ఆర్‌జేడీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

## హైదరాబాద్‌లో ప్రశాంతంగా గణనాథుల నిమజ్జనం..

వినాయక నిమజ్జనం (ఆదివారం) వరకు కొనసాగుతుందని డీజీపీ తెలిపారు. ప్రజలు కూడా త్వరగా నిమజ్జనం పూర్తి చేసేందుకు సహకరించాలని డీజీపీ జితేందర్ విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అదనంగా ప్రత్యేక ఫోర్స్ విధుల్లో ఉందని తెలిపారాయన. డీజీపీ కార్యాలయం, బంజారాహిల్స్ లోని ఐసీసీసీ లో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈసారి ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా నిమజ్జనం విధుల్లో పాల్గొందని డీజీపీ తెలిపారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్, ఆర్పీఫ్, ఎస్‌టీఎఫ్ సిబ్బంది కూడా విధుల్లో ఉన్నారని చెప్పారు.

## కేసీఆర్ ప్రభుత్వంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

విమర్శించారు. పేదవారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని తెలిపారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## హనుమాన్ నగర్ దేవాలయ విఘ్నేశ్వర మండప అర్చకులు శివకోటి పంతులు గారిని ఘనంగా సన్మానించిన ున్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

### సంస్కృతి పరమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకం - కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్.





సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 6 సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో, హనుమాన్ నగర్ దేవాలయ విఘ్నేశ్వర మండపంలో ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్న శివకోటి పంతులు గారికి శాలువాతో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి తొమ్మిది రోజుల నుండి ఘనంగా భక్తి భజనలతో, ధూప దాప నైవేద్యాలతో, అలంకరణతో, క్రమశిక్షణతో సంస్కృతి బద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన హనుమాన్ నగర్ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆ గణనాథుని యొక్క ఆశీస్సులు అందరిపై ఉంటూ దిన దిన అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలు ఆ గణనాథుడు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర శైవ లింగాయత్ యూత్ గణేష్ నిమజ్జనోత్సవం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6ఆగస్టు సంగారెడ్డి జిల్లా: వట్పల్లి మండలం లోని మరవెల్లి గ్రామంలో ని గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిష్టించుకున్న విగ్నేశ్వరులను తరలించారు బొజ్జ గణపయ్య ను అందంగా అలంకరణ చేసి వాహనం లో ఉంచి భజనలతో కోలలు ఆడుకుంటూ అలాగే కృష్ణుడు గోపికలతో ఉట్టి కొట్టడం లాంటివి కార్యక్రమాలు చేసి చెరువుల వద్దకు ఊరేగింపు గా తీసుకొనిపోయినిమజ్జనం చేసారుఅలాగే హనుమాన్ మందిరం దగ్గర కొలువుదీరిన గణేష్ మండపం దగ్గర అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అలాగే భారీగా గ్రామ ప్రజలు గణపతి భక్తులు మహిళలు చిన్నారులు పలు రాజకీయ నాయకులు వీర శైవ లింగాయత్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా మర్వేల్లి పాఠశాల లో జరుపుకోన్నారు






సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6ఆగస్టు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ పరిధిలో ని ప్రాథమిక పాఠశాల మరవెల్లిలో నేడు ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్ఎం అనురాధ గారు పాఠశాల ఉపాధ్యాయులు సంగమేశ్వర్ మరియు నరసింహులు యొక్క కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది. పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులకు మ్యూజిక్ చైర్ రాక్ గేమ్స్, వంటి చిన్న చిన్న గేమ్స్ ద్వారా ఉపాధ్యాయులను ఉత్సాహపరుస్తూ వారు కూడా ఆటపాటలతో పాఠశాలలో అల్లదాకారంగా కరంగా మార్చడం జరిగింది. విద్యార్థులు తమకు రోజు పాఠ్యాంశాలను బోధించే ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకొని చక్కగా చదువుకున్నప్పుడే ఉపాధ్యాయులందరికీ ఎంతో సంతోషకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సూచించడం జరిగింది. శిల శిల్పంగా మారాలంటే ఎన్నో దెబ్బలకు తట్టుకుంటేనే విగ్రహంగా ఎంతో మంది పూజలను అందుకుంటుంది. విద్యార్థులు కూడా జీవితంలో కలిగే ఎన్నో కష్టనష్టాలు భరించినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సంగమేశ్వర సూచించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు క్రమశిక్షణ మెరుగుపడాలని, మొక్కై వంగనిది మానై వంగదని చిన్ననాటిలు ఉంటే మంచి గుణాలను అలవర్చుకోవాలని నరసింహులు సూచించడం జరిగింది. పాల్గొన్న విద్యార్థులందరికీ బిస్కెట్లు చాక్లెట్లు బహుమతులను అందించడం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్‌కు అస్వస్థత..

హైదరాబాద్: సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్ అస్వస్థత చెందారు. నిన్న కాళేశ్వరం కేసుపై అధికారులతో సమావేశం అయిన ప్రవీణ్ సూద్.. సమావేశం అనంతరం శ్రీశైలం వెళ్లారు. అయితే, శ్రీశైలం నుండి వస్తుండగా ఉన్నట్టుండి ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను హుటాహుటిన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.సమాచారం తెలియడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు సీబీఐ సీనియర్ అధికారులు అపోలో ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు అన్ని అవసరమైన పరీక్షలు చేస్తున్నారు. అస్వస్థతకు గల కారణాలపై పూర్తి సమాచారం ఇంకా వెల్లడి కాలేదు.

## వెళ్లిరా.. వినాయకా

అర్చకులు, రాజకీయ నాయకు లు, అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు శోభా యాత్రలో పాల్గొన్నారు. పోలీసుల సూచనల మేరకు వినాయకుని వాహనాలను నడిపించారు. అనంతరం కాలేజీ రోడ్డులోని గోదావరి నదిలో వినాయక విగ్రహా లను నిమజ్జనం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు వలంటీర్లుగా వ్యవహరించారు.

–నృత్యాలు, కోలాటాలు

వినాయ నిమజ్జనం సందర్భంగా శనివారం మంచి ర్యాలలో వినాయకుని శోభాయాత్రలో చిన్నారులు నృత్యాలతో, మహిళలు కోలాటాలతో సందడి చేశారు. బెల్లంపల్లి చౌరస్తా, హైటెక్ సిటీ చౌరస్తా, ఐబీ చౌరస్తా ప్రధాన కూడళ్ల వద్ద నుంచి కాలేజీ రోడ్డు మొత్తం వినాయకులతో నిండిపోయింది. ఎలాంటి అవాంచనీ య సంఘటనలు జరగకుండా ఏసీపీ ప్రకాష్ నేతృ త్వంలో సీఐలు, ఎస్ఐలు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వినా యక శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాక ర్‌రావు పాల్గొన్నారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో ముఖరాం చౌరస్తాలో నిర్వహించిన శోభాయా త్రలో పాల్గొని వినాయకులను దర్శించుకున్నారు. ఆ యన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌కుమార్ ఉన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

శనివారం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న యూరియా నిల్వల గురించి తెలుసుకున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా చూడాలన్నారు.

## "ముకుందాపురం రైతుల బాట మూసివేత కాలువలు, రోడ్డుపై ఆక్రమణలు – వర్షాలతో బాట

సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్): సూర్యాపేట జిల్లా, మునగాల మండలం: మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో కెనాల్ ఆనుకుని ఉన్న ఈటీ పక్కన రైతుల కోసం ప్రభుత్వం సుమారు 4 ఎకరాల 15 సెంట్ల విస్తీర్ణంలో ఒక బాటను ఏర్పాటు చేసింది. ఈ బాటకు ఇరుప్రక్కల చిన్న కాలువలను కూడా ఏర్పాటు చేశారు. వర్షాలు బాగా కురిసినప్పుడు పొలాల నుంచి వచ్చే నీరు ఈ కాలువల ద్వారా ఈటిలో చేరి, అండర్‌గ్రౌండ్ మార్గంలో మద్రికుంట చెరువుకు వెళ్లే విధంగా వ్యవస్థ కల్పించారు.అయితే కాలక్రమేణా పక్కనున్న రైతులు ఈ బాట మరియు కాలువలను ఆక్రమించుకోవడంతో ఒకవైపు కాలువ పూర్తిగా లేకుండా పోయింది. మరోవైపు కాలువ చిన్నదైపోవడంతో వర్షాకాలంలో పొలాల నుంచి వచ్చే నీరు నేరుగా బాటలో చేరి దెబ్బతీస్తోంది. దీంతో బాట మొత్తం దెబ్బతిని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై 2024లోనే రైతులు మునగాల తహసిల్దార్‌కు లేఖ రాసి సర్వే చేయాలని కోరారు. కానీ స్పందన రాకపోవడంతో 2025లో మరోసారి తహసిల్దార్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు కూడా అర్జీ సమర్పించారు. అయినప్పటికీ ఇప్పటివరకు అధికారుల స్పందన లేకపోవడంతో రైతుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.ఇటీవలి భారీ వర్షాల కారణంగా ఈటీ పక్కన ఉన్న బాట పూర్తిగా దెబ్బతింది. దీంతో మనుషులు నడవగలుగుతున్నా, రెండు చక్రాల వాహనాలు, ట్రాక్టర్లు వెళ్ళే అవకాశం లేకుండా పోయింది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత శాఖాధికారులకు ఇన్స్ట్రక్షన్లు జారీ చేసి, బాట మరమ్మత్తులు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



దెబ్బతిని రైతులకు తీవ్ర ఇబ్బందులు"
సందేశం టైమ్స్ - మునగాల ప్రతినిధిలి

# సంపాదకీయం

## తొలి ప్రభాతంలో ఆధునిక నేపాల్

మధ్య తరగతి, ఆంగ్ల భాషా ప్రావీణ్య, వృత్తి నిపుణుల కుటుంబాల నేపథ్యమున్న భారతీయులు తమ మాతృభూమేతర దేశాల గురించి తెలుసుకోదలిచినప్పుడు సర్వసాధారణంగా వారి ఆసక్తి పాశ్చాత్య దేశాల పైనే ఉంటుంది. సహజంగానే అమెరికా, ఇంగ్లాండ్‌లను వారు ఎక్కువగా ఇష్టపడతారు. అలాగే ఫ్రాన్స్, ఇటలీ కూడా భారతీయుల శ్రద్ధకు నోచుకుంటాయి.పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే నేను ఆ పాశ్చాత్య దేశాల గురించి చాలా తెలుసుకున్నాను. అదృష్టవశాత్తు నేను పెరిగిన పరిసరాలు నాకు సమీపంలో ఉన్న ఇతర దేశాలపై శ్రద్ధాసక్తులను జనింపచేశాయి. నేను తొలుత ప్రస్తావించిన నేపథ్యం నుంచి వచ్చిన భారతీయులు సాధారణంగా ఈ సమీప దేశాల పట్ల ఉదాసీనవైఖరి చూపడం కద్దు. ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాలతో పాటు నా స్వస్థలం డెహ్రాడూన్ కూడా 18వ శతాబ్ది తుదినాళ్లలో నేపాల్ గూరా? రాజ్యం అధీనంలోకి వెళ్లాయి. గూరా?ల నుంచి ఉత్తరాఖండ్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్న బ్రిటిష్ వారి అనేక సైనిక పటాలాలకు డెహ్రాడూన్ ప్రధాన స్థావరంగా ఉండేది. ఆ సైనికులలో అత్యధికులు నేపాలీలు. ఈ కారణంగా డెహ్రాడూడ్‌లో ఉన్న సైనిక పటాలాల పేర్లలో 'గూరా?' అనే పదం తప్పనిసరిగా ఉండేది. నా బాల్యంపై నేపాలీ ప్రభావం విస్తృతమైనది, విస్మరించలేనిది.నేను చదివిన పాఠశాల, 1950ల్లో తమ స్వదేశం నేపాల్ నుంచి పరారై వచ్చిన కులీన రాణాలు స్థాపించింది. మా ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లే మార్గం పొడుగునా నేపాలీ భాషీయుల ఆవాసాలు ఉండేవి. క్రీడలలో నా తొలి ఆరాధ్యుడు నేపాలీ సంతతికి చెందిన ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ ఆటగాడు రామ్‌బహదూర్ చెత్రి. ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ ముగిసిన అనంతరం కలకత్తా నుంచి డెహ్రాడూన్‌కు వచ్చి మా బాబాయితో కలిసి ఏర్పాటు చేసిన క్రికెట్ క్లబ్‌ను ఆయనే నిర్వహిస్తుండేవారు. ఈ అనుబంధాల కారణంగా యవ్వనంలోను ఆ తరువాత నేను చాలాసార్లు నేపాల్‌ను సందర్శించాను. నా నేపాలీ స్నేహితులలో ఒకరు ఖాట్మండులో ఒక పత్రికా సంపాదకుడుగా ఉన్నాడు.ఈ అనుబంధాల కారణంగానే, నేపాల్ చరిత్రపై ఇటీవల ప్రచురితమైన ' 1950ం%' చాలా ఆసక్తితో చదివాను. ప్రత్యోష్ అన్టా, లోక్‌రంజన్ పరజూలి, మార్క్ లైష్టీ ఈ విశిష్ట గ్రంథ సంపాదకులు. రాణాల పాలన నుంచి నేపాల్ విముక్తమైన అనంతర కాలంలో ఆ హిమాలయ రాజ్యంలో సంభవించిన మార్పులను ఈ పుస్తకంలోని వ్యాసాలు వివరించాయి. 19వ శతాబ్దంలో నేపాల్ రాజకీయాలను శాసించిన రాణాలు స్వతంత్ర ఆలోచనా ధోరణులను, సృజనాత్మక స్వేచ్ఛను పూర్తిగా నియంత్రించారు. రాణాల పాలనా శృంఖలాల నుంచి బయటపడిన తరువాత నేపాల్‌లో చోటుచేసుకున్న సాంస్కృతిక వికాసాన్ని, సామాజిక మార్పులను ఈ పుస్తకం విపులీకరించింది.ఖాట్మండులోని చరిత్రాత్మక టీ దుకాణం 'తిలౌరి మైలాకో పసల్' గురించి ప్రవాస్ గౌతమ్ రాసిన కథనం ఈ పుస్తకంలోని మొదటి వ్యాసం. తేనేటి సేవనం సంప్రదాయ నేపాలీ సంస్కృతిలో భాగం కాదు. ప్రపంచ యుద్ధాలలో సుదూర దేశాలకు వెళ్లిన గూరా? సైనికులు తమకు అలవాటయిన తేనీటి సేవనాన్ని మాతృభూమికి పరిచయం చేశారు. ప్రస్తావిత టీ షాప్‌కు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలతో పాటు ఫుట్‌బాల్ క్రీడాకారులు, వారి అభిమానులు నిత్యం వస్తుండేవారు. రాజకీయ పరిణామాల గురించి చర్చించేందుకు, తమ ఉద్యమ కార్యకలాపాలను నిర్ణయించుకునేందుకు ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలు 'తిలౌరి మైలాకో పసల్'కు వచ్చేవారు. ఇక ఫుట్‌బాల్ ఆటగాళ్లు, మ్యాచ్‌కు ముందు, మ్యాచ్ అయిపోయిన తరువాత విధిగా అక్కడకు వస్తుండేవారు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లతో పాటు సినిమాల గురించి వారు మాట్లాడుకునేవారని గౌతమ్ రాశారు (ఖాట్మండులో సినిమా థియేటర్లు 1950ల తొలినాళ్లలో ప్రారంభమయ్యాయి).ఖాట్మండు లోయలోని ఇతర ప్రదేశాలలో టీషాప్‌ల వలే కాకుండా 'తిలౌరి మైలాకో పసల్' కస్టమర్లలో అన్ని కులాలవారు ఉండేవారు. దుకాణ యజమానులు అయిన సోదరులు ఉదార భావాలు ఉన్న ప్రగతిశీలురు. అది వారికి వ్యాపార లబ్ధిని సమకూర్చింది. అయినప్పటికీ సంప్రదాయ సామాజిక వివక్షలు కొనసాగుతూనే ఉండేవి. అగ్ర కులాల విద్యావంతులు ఆ విశాల టీ షాప్ లోపల రుచికరమైన తేనేటిని సేవిస్తుండగా కింది కులాల శ్రామికులు సాధారణంగా దుకాణం వెలుపలే టీ తాగి వెళ్లిపోతుండేవారు. 1950ల్లో ఆర్థికాభివృద్ధే ప్రధాన లక్ష్యమయిన తరుణంలో నేపాలీల ఆలోచనలను 'బికాస్' లేదా అభివృద్ధి భావన అమితంగా ప్రభావితం చేసిందని బన్దన గ్యావలీ తన వ్యాసంలో పేర్కొన్నారు. పొరుగున ఉన్న భారత్, వలసపాలన నుంచి విముక్తి పొందుతున్న అనేక ఆసియా, ఆఫ్రికన్ దేశాల వలే నేపాల్ కూడా మరిన్ని రహదారులు, మరిన్ని ఫ్యాక్టరీలు, విద్యుదుత్పాదన కేంద్రాలకు, మహానగరాల నిర్మాణానికి ఆరాటపడింది. వాటిని సమకూర్చుకోవడమే 'అభివృద్ధి' అని విశ్వసించింది. పెట్టబడిదారీ అనుకూల, సామ్యవాద అనుకూల వర్గాలు రెండిటికీ ఇటువంటి దార్శనికతే కలిగి ఉండేవి. కాకపోతే పెట్టుబడిదారీ విధాన అనుకూలురు మార్కెట్ ఆధారంగానే అటువంటి అభివృద్ధి సిద్ధిస్తుందని విశ్వసించేవారు. సామ్యవాద సానుకూలురు కార్మికవర్గ రాజకీయ పక్షం నాయకత్వంలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే సర్వతోముఖ అభివృద్ధి సాధ్యమని వాదిస్తుండేవారు (బన్దన ప్రస్తావించని ఒక విశేషం ఉన్నది. 1950ల్లోను, ఆ తరువాయి దశాబ్దంలోను అటు నేపాల్‌లోను, ఇటు భారత్‌లోను చాలా మంది తల్లిదండ్రులు తమ మగబిడ్డలకు బికాస్ లేదా దాని సంస్కృత రూపమైన వికాస్ అని నామకరణం చేసేవారు).రాణాల పాలన ముగిసిన అనంతరం నేపాలీల మేధో వికాసం, నవ్య సాహిత్య జాగృతి గురించి ప్రత్యోష్ తన వ్యాసంలో వివరించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ పాలన అధికారులు పనిచేయాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, సెప్టెంబర్ 6(సందేశం టైమ్స్): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ పాలన అధికారులు తమ విధులు నిర్వహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల కౌన్సెలింగ్‌లో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తమ సొంత నియోజకవర్గం కాకుండా, ఇతర నియోజకవర్గాల్లో అందుబాటులో ఉన్న ఖాళీల జాబితాను పరిశీలించి, వారి ఇష్టానుసారం పోస్టింగ్ స్థలాలను ఎంచుకునే అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు.నియామక పత్రాలు పొందిన గ్రామ పాలన అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.జారీ చేసిన వారు: జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట



# హాప్ హాప్.. టిప్ టాప్

## రూ.250తో కులాసాగా విహారం
## విశాఖలో 'డబుల్ డెక్కర్' టూర్
## పది పర్యాటక ఆకర్షణల వీక్షణ




సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్):రామకృష్ణా బీచ్ నుంచి తొట్లకొండ వరకు! మొత్తం పది పర్యాటక ప్రాంతాలు! ఎక్కడైనా ఎక్కొచ్చు... ఎక్కడైనా దిగొచ్చు! 24 గంటల్లో ఎన్నిసార్లైనా ప్రయాణించవచ్చు! కూల్‌కూల్‌గా ఏసీ బస్సు! డబుల్ డెక్కర్‌లో పై వరుసలో కూర్చుని విశాఖ అందాలు వీక్షించవచ్చు! ఆయా ప్రాంతాల వివరాలు చెప్పేందుకు బస్సులోనే టూర్ గైడ్! విద్యుత్ వాహనంలో... చప్పుడు లేకుండా సుఖమైన ప్రయాణం! ఇన్ని సౌకర్యాలుంటే టికెట్ ఏ వెయ్యి రూపాయలో ఉంటుందనుకుంటున్నారా? కానే కాదు! కేవలం రూ. 250తో విశాఖ అందాలు చూసే 'హాప్ ఆన్.. హాప్ ఆఫ్' పర్యాటక బస్సు అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం రెండు 'హాప్' బస్సులు తిరుగుతున్నాయి.ఏమేం చూడొచ్చు...: 'హాప్ ఆన్... హాప్ ఆఫ్' బస్సు ప్రయాణం రామకృష్ణా బీచ్‌లో మొదలవుతుంది. అక్కడి నుంచి... టీయూ-142 విమాన మ్యూజియం, కురుసుర సబ్‌మెరైన్, సీ హ్యారియర్, యూహెచ్-3హెచ్ హెలికాప్టర్ మ్యూజియం, విశాఖ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్క్, రోప్‌వే (కైలాసగిరి వెళ్లేవారికి), తెన్నేటి పార్క్, సాగర్‌నగర్ బీచ్, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వెంకటేశ్వరస్వామి ఆలయం, రుషికొండ బీచ్ మీదుగా తొట్లకొండ వరకు వెళుతుంది. మొత్తం 16 కిలోమీటర్లు... పది పర్యాటక ప్రాంతాలు!ఆయా పర్యాటక కేంద్రాల్లో నచ్చిన చోట దిగి.. తర్వాత... మళ్లీ వచ్చే 'హాప్ ఆన్ హాప్ ఆఫ్' బస్సు ఎక్కి.. మరో పర్యాటక ప్రాంతంలో దిగొచ్చు. ఇలా 24 గంటలపాటు ఎన్నిసార్లయినా.. ఎక్కడైనా ఎక్కి, దిగొచ్చు. ఒకసారి టికెట్ తీసుకుంటే చాలు. ఈ బస్సులు ఎక్కడున్నాయో తెలుసుకోవడానికి ప్రత్యేకంగా యాప్ తయారు చేస్తున్నారు. అది అందుబాటులోకి వచ్చే వరకు గైడ్ల మొబైల్ నంబర్లు ఇస్తున్నారు. వారికి ఫోన్ చేస్తే బస్సు ఎంతసేపట్లో వస్తుందో చెబుతారు. ఈ టికెట్లను బస్సులోనే తీసుకోవచ్చు. ఆయా పర్యాటక కేంద్రాల వద్ద టికెట్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. పర్యాటకుల గుర్తింపు కార్డు చూసి టికెట్ ఇస్తారు.

# సబ్ జైలు నుంచి ఇద్దరు రిమాండ్ ఖైదీలు పరారీ

## జైలు వార్డర్‌పై సుత్తితో దాడిచేసి ఉడాయింపు
## ఒకరు పంచాయతీ కార్యదర్శి, మరొకరు చోరీ కేసుల్లో నిందితుడు



చోడవరం, సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): అనకాపల్లి జిల్లా చోడవరం సబ్ జైలు నుంచి సాయంత్రం ఇద్దరు రిమాండ్ ఖైదీలు తప్పించుకున్నారు. పరారైన ఖైదీల్లో ఒకరు నక్కా రవికుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ కార్యదర్శి. ప్రభుత్వ సామాజిక పింఛన్ల సొమ్మును మాయం చేసిన కేసులో ఏప్రిల్ 25న అనంతగిరి పోలీసులు అరెస్టు చేశారు. మరో రిమాండ్ ఖైదీ మాడుగులకు చెందిన బెజవాడ రాము వివిధ చోరీ కేసుల్లో నిందితుడు. రెండు నెలల క్రితం మాడుగుల మండలంలో జరిగిన బంగారం దొంగతనం కేసులో జూలై 23న మాడుగుల పోలీసులు అరెస్టు చేయడంతో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. శుక్రవారం సాయంత్రం వంట పనుల్లో సాయం చేసేందుకు వీరిద్దరినీ సెల్ నుంచి బయటకు వదిలారు. వంట పనిలో సాయం చేస్తున్నట్టుగా నటిస్తూ రవికుమార్.. అక్కడ ఉన్న సుత్తి తీసుకుని సమీపంలో విధి నిర్వహణలో ఉన్న జైలు వార్డర్ బి.వీర్రాజుపై దాడి చేశాడు. వీర్రాజు పడిపోవడంతో అతని వద్ద ఉన్న తాళాలు లాక్కుని ఇద్దరూ జైలు గేటు తెరచుకుని పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సబ్ జైలుకు చేరుకుని వివరాలు సేకరించారు. బృందాలుగా ఏర్పడి పరారైన ఖైదీల కోసం గాలింపు చేపట్టారు. వార్డర్ వీర్రాజును చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా రాత్రి సబ్ జైలును సందర్శించి సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు.

# చివరి మజిలీకీ కష్టాలే

## శ్మశానవాటికపై రెండు గ్రామాల మధ్య రగడ
## సాయంత్రం వరకు రోడ్డుపైనే మృతదేహం
## మృతుడు ఒకప్పుడు కోట్ల ఆస్తులకు వారసుడు
## చివరికి అనాథలా అంతిమ సంస్కారాలు




కొత్తవలస, సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): శ్మశానంలో దహన సంస్కారాల విషయమై రెండు గ్రామాల మధ్య తలెత్తిన వివాదంతో మృతదేహం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నడిరోడ్డు మీదే ఉండిపోయింది. చివరకు పెద్దల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. విజయనగరం జిల్లా జామి మండలం అలమండలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కాకర్లపూడి చిరంజీవిరాజు ఒకప్పుడు రూ.వందల కోట్ల ఆస్తులకు వారసుడు. తండ్రికి ఈయన ఒక్కడే కొడుకు. సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో మిస్సమ్మ బంజరులో వాటాదారు. కాలక్రమంలో ఆస్తులన్నీ కరిగిపోయి. భూములు కూడా పోయాయి. ఒంటరిగా మిగిలిపోయిన చిరంజీవిరాజు ఆయన మృతి చెందగా, అంతిమ సంస్కారాలకు కొంతమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. చిరంజీవిరావు మృతదేహాన్ని తమ్మన్న మెరక శశ్మాన వాటికకు తీసుకెళ్లడానికి యత్నించగా.. తమ శ్మశానంలో చేయడానికి వీలు లేదంటూ తమ్మన్నమెరక గ్రామస్థులు అడ్డుకున్నారు. చివరికి రెండు గ్రామాల పెద్దలు మాట్లాడుకున్న తర్వాత చిరంజీవిరాజు మృతదేహానికి తమ్మన్న మెరక శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# 13న బంగాళాఖాతంలో అల్పపీడనం



విశాఖపట్నం,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్):ఉత్తర ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం నాటికి మధ్యప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది ఏడో తేదీకల్లా వాయుగుండంగా బలపడి, ఆ తరువాత బలహీనపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 13వ తేదీకల్లా ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాకు ఆనుకుని పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీనివల్ల ఒడిశా, కోస్తాంధ్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణాల్లో ఎక్కువగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. శుక్రవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరిగింది. దీని ప్రభావంతో వాతావరణ అనిశ్చితి నెలకొని పలుచోట్ల వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని, మిగిలినచోట్ల ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

# గుడ్ల ఉత్పత్తిలో ఏపీ ఫస్ట్



అమరావతిసెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలకు ఉపాధితో పశుసంవర్ధక రంగం అభివృద్ధిలో గణనీయపాత్ర పోషిస్తోందని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టీ దామోదర్‌నాయుడు చెప్పారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 12.17 శాతం వాటాతో రూ. 1.61 లక్షల కోట్లు పశుగణ రంగం నుంచి లభిస్తోందన్నారు. విజయవాడలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉందని చెప్పారు. గొర్రెలు, కోళ్ల ఉత్పత్తిలో 2వ స్థానం, మాంస ఉత్పత్తిలో 4వ స్థానం, పాల ఉత్పత్తిలో 5వ స్థానం, గేదెల ఉత్పత్తిలో 6వ స్థానంలో రాష్ట్రం నిలిచిందన్నారు. పాల ఉత్పత్తులపై జీఎస్టీ జీరో కావడం వల్ల పౌల్ట్రీ రంగం ఊపందుకుంటుందని అన్నారు. పశు సంవర్ధక రంగంలో 15 శాతం వృద్ధి రేటు సాధించే లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పెట్టుకుంటుందని పేర్కొన్నారు. దానిలో భాగంగా 50 శాతం రాయితీపై పశుదాణా, 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలు, 85 శాతం రాయితీతో పశు బీమా, 70-90 శాతం రాయితీపై గోకులాల నిర్మాణం, 100 శాతం రాయితీతో బహువార్షిక పశుగ్రాసాల సాగు చేపడుతున్నట్లు చెప్పారు. పౌల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడు కుటుంబరావు తదితరులు మీడియా భేటీలో పాల్గొన్నారు.




# మనీ మాయగాళ్లు

**దోర్నాల పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు**

**అధిక వడ్డీ, కమీషన్ల పేరుతో మోసం**

**ప్రజల్లో అత్యాశే మోసగాళ్లకు అవకాశం**

త్రిపురాంతకంసెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): ప్రజల అమాయకత్వం, ఆశను ఆసరా చేసుకొని మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. అధిక వడ్డీ, భారీగా కమీషన్లు, యాప్‌లలో పెట్టుబడులంటూ మాయమాటలతో బురిడీ కొట్టిస్తున్నారు. వారి మోసంతో వేలాది మంది కోట్లల్లో డబ్బులను పోగొట్టుకుంటున్నారు. ఆలస్యంగా పోలీసులకు ఫిర్యాదులు వెళుతుండటంతో వారు ఏం చేయలేక చేతులెత్తేస్తున్నారు. ఇందుకు ఇటీవల దోర్నాలలో వెలుగుచూసిన హుజ్ యాప్ మోసమే ఉదాహరణ. రూ.2,100తో ప్రారంభమై అందుకు రెట్టింపు ఇస్తామని నమ్మబలికి రూ.లక్ష కట్టిన తరువాత యాప్ ద్వారా ఖాతాల్లో ఉన్న మొత్తం ఖాళీ అవుతోంది. ఇదేవిషయమై ఇటీవల బాధితులు దోర్నాలలో పోలీసులను ఆశ్రయించారు. గతంలో ఇటువంటి మోసగాళ్ల ద్వారా నష్టపోయిన వారు ఎందరో ఉన్నారు. గొలుసుకట్టు వ్యాపారాల ద్వారా కొంతమంది మోసపోగా ఇటీవల నరసరావుపేట కేంద్రంగా పల్నాడు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మోసాలకు పాల్పడి దాదాపు రూ.800 కోట్లు కొల్లగొట్టిన ఒక ముఠా ద్వారా కూడా ఎర్రగొండపాలెం నుంచి ఒకరిద్దరు నష్టపోయారని తెలిసింది. యానిమేషన్ చిత్రాల నిర్మాణం ద్వారా వచ్చే లాభా లతో లక్షలు వస్తాయని చెప్పడంతో వీళు భారీమొత్తంలో పెట్టుబడి పెట్టి లబోదిబోమన్నారు. కానీ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సాహసించలేదని తెలిసింది.

# సులభంగా డబ్బు సంపాదనకు దొంగతనాలు




**రాజోలులో వివరాలు వెల్లడిస్తున్న రాజోలు సీఐ నరేష్‌కుమార్**

**అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్**

**%రూ.11,58,500 విలువచేసే ఆభరణాలు,**

**రూ.2.80 లక్షల నగదు స్వాధీనం**

రాజోలుసెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్):అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.11,58,500 విలువచేసే 64 గ్రాముల బంగారం, 2కిలోల 859 గ్రాముల వెండి, రూ.2లక్షల 80వేల నగదును స్వాధీనం చేసుకున్నామని రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్, అమలాపురం క్రైమ్ సీఐ ఎం.గజేంద్రకుమార్ తెలిపారు. రాజోలు పోలీసుస్టేషన్ సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు నిందితుల వివరాలు వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబే డ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం బి.సావరానికి చెందిన కె.అర్జున్ డిగ్రీ వరకు చదివి ఇంటి వద్ద ఖాళీగా ఉ ంటున్నాడు. మద్యానికి అలవాటు పడి సరైన సంపాదన లేక సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలు ప్రా రంభించాడు. అర్జున్‌పై కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలో పదికి పైగా దొంతనాల కేసులు ఉన్నాయి. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం గొల్లగూడెనికి చెందిన ఎస్.మంగప్రసాద్ వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన షేక్ బాషీ వెండి పట్టీలు తయారుచేస్తూ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతడిపై మారేడుమిల్లి పోలీసుస్టేషన్‌లో గంజాయి రవాణా చేసినందుకు కేసు నమోదైంది. కాకినాడకు చెందిన షేక్ అజీజ్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసేవాడు. అయితే ఈ నలుగురు మద్యం, విలాసాలకు అలవాటు పడి వచ్చే ఆదాయం సరిపోక సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలు చేశారు. ఈ నలుగురిని రాజోలు పోలీసులు అరెస్ట్ చేశారు. కోనసీమ జిల్లా ఎస్పీ బీవీ కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ ఎస్.మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజోలు సీఐ టీవీనరేష్‌కుమార్, అమలాపురం క్రైమ్ సీఐ ఎం.గజేంద్రకుమార్, సిబ్బంది, రాజోలు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్, సిబ్బంది నిందితులను పట్టుకు న్నారు. ముగ్గురిని రాజోలు మ ండలం బి.సావరంలో, ఒకరిని కాకినాడలో అరెస్టు చేశామని తెలిపారు. నిందితులకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో పరిచ యడం ఏర్పడిందని, తర్వాత ముఠాగా ఏర్పడి దొంగత నాలకు పాల్పడ్డారని తెలిపారు. నిందితులను రాజోలు కోర్టులో హాజరుపరుచగా రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. నిందితులను పట్టుకున్న సీఐ నరేష్‌కుమార్, క్రైమ్ ఎస్ఐ గజేంద్రకుమార్, ఎస్ఐ పరదేశీ, ఏఎస్ఐ బాలకృష్ణ, ఎస్ఐ బి.రాజేష్‌కుమార్, క్రైమ్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# నక్ష అమలుకు సమన్వయ కమిటీలు



అమరావతిసెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జి బేస్‌డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హేబిటేషన్ (నక్ష) అమలుకు రాష్ట్ర, పట్టణ స్థానిక సంస్థల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసత్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీకి సీసీఎల్ఏ చైర్‌పర్సన్‌గా, సీడీఎంఏ, డీటీసీపీ, డైరెక్టర్ ఆఫ్ సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఏపీ, తెలంగాణ జియో స్పేషియల్ డైరక్టరేట్ డైరెక్టర్, జీఐఎస్ టెక్నికల్ నిపుణులు, జీఐఎస్ ఇంజనీర్‌లు సభ్యులుగా, అడిషనల్ సీసీఎల్ఏ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు.

# చిన్న ప్రాజెక్టు..పెద్ద ఆనందం



సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): ఇది చెన్నరాయుడుతిప్ప (చంద్రాయణతిప్ప) బ్యాలెన్సింగ్ రిజర్వాయర్! నిల్వ సామర్థ్యం రీత్యా చూస్తే... చాలా చిన్నది. కర్నూలు జిల్లా గూడూరు మండలం బూడిదపాడు గ్రామం దగ్గర ఉంటుంది. 1994లో కోట్ల విజయభాస్కరెడ్డి హయాంలో దీనిని నిర్మించారు. దీని కింద 101.34 ఎకరాల ఆయకట్టు ఉంది. 31ఏళ్లలో రెండు, మూడుసార్లు మాత్రమే దీనిని నింపారు. గత పాతికేళ్లుగా ఒక్క చుక్కనీరు కూడా ఈ ప్రాజెక్టుకు చేరలేదు. ఈ ఏడాది మంచి వర్షాలు కురవడం, తుంగభద్ర జలాశయానికి సామర్థ్యానికి మించి వరద చేరడంతో ఎల్లెల్సీ కాలువ ద్వారా చెన్నరాయుడుతిప్పను జలాలతో నింపారు. మళ్లీ ఇన్నేళ్లకు జలకళ చూస్తూరైతులు మురిసిపోతున్నారు. దీనివల్ల భూగర్భ జలాలూ పెరుగుతాయని, హంద్రీనీవా ప్రాజెక్టు కర్నూలు సర్కిల్-1 ఎస్‌ఈ పాండురంగయ్య తెలిపారు.

# బైక్ దొంగల ముఠా అరెస్ట్

**బైక్ దొంగలను పట్టుకున్న కోరుకొండ పోలీసులు**

**12 వాహనాల స్వాధీనం**



కోరుకొండ, సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): కొంతకాలంగా ఇంటి ముందు పార్కు చేసిన బైక్‌లను పట్టుకుపోతున్న దొంగల ముఠాను కోరుకొండ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 11 స్కూటీలు, ఒక స్ప్లెండర్ బైక్ స్వా ధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాదరాడ గ్రామానికి చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు కోరుకొండ పోలీస్‌స్టేషన్ వద్ద నార్త్‌జోన్ డీఎస్పీ వై.శ్రీకాంత్ వివరాలను మీడియాకు వెల్లడించారు. గాదరాడకి చెందిన అల్లాడి విజయ్‌కుమార్ పాత నేరస్తుడు. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నాడు. మద్యం, జూదానికి బానిసై బైక్‌లు దొంగతనాలు చేస్తున్నాడు. కోరుకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 బైక్‌లు, రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో 4 బైక్‌లు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, బొమ్మూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, సీతానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, ప్రకాష్ నగర్ పోలీస్‌స్టేషన్ పరి?ధిలో రెండు వెరసి 12 బైక్‌లు దొంగిలించాడు. విజయ్‌కుమార్, వనుం సురేష్, వనుం లోవరాజు బైక్ దొంగతనాల్లో భాగస్తులు. సీఐ వై.సత్యకిషోర్‌కు వచ్చిన సమాచారం మేరకు ఈ ముగ్గురిని శుక్రవారం ఎస్ఐ నాగార్జున, సిబ్బంది గాదరాడ గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ నాగార్జున, హెచ్‌సీ శ్రీను, కానిస్టేబుల్స్ పవన్ వరప్రసాద్, బాపినాయుడులను అభినందించారు.

# టమోటా కిలో రూ.4

దేవనకొండసెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): పత్తికొండ మార్కెట్‌లో కిలో టమోటా ధర రూ.4 పలికింది. ఈనెల 4న 25 కేజీల టామోటా బాక్సు రూ.350 పలుకగా.. రూ.250 తగ్గి రూ.100 పలికింది. కూలీ, రవాణా ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో టమోటా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పైగా వర్షాలతో కాయలపై మచ్చలు, చెట్టుపైనే ఎర్రపండు కుళ్లిపోతోంది. రైతులు పంట సంరక్షణ కోసం అవస్థలు తప్పడం లేదు. అధిక వర్షాలకు టమోటా పంట దిగుబడి తగ్గిపోవడంతో రైతులకు పెట్టుబడుల భారంతో అప్పుల తిప్పలు తప్పడం లేదు. మచ్చల నివారణ కోసం ఐదు సార్లకు పైగానే పురుగుల మందులను పిచికారీ చేయాల్సి వస్తోందని అన్నదాతలు చెబుతున్నారు. మండలంలో దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా బోర బావుల కింద, వర్షాధారం కింద టమోట పంటను సాగు చేశారు.

# నిధులున్నా ఖర్చు చేయరు



## గిరిజన సంక్షేమ శాఖలో దుస్థితి.. కూటమి ప్రభుత్వం చొరవతో కేంద్రం నుంచి నిధులు
## 500 కోట్లు వచ్చినా వాడుకోని వైనం
## డబ్బు విడుదలకు అధికారుల మోకాలడ్డు
## మంత్రి ఆదేశాలూ బేఖాతరు

సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్):ఏ ప్రభుత్వ శాఖ అయినా నిధులు లేక సంక్షేమ కార్యక్రమాలను పెండింగ్‌లో పెడుతుంది. కానీ గిరిజన సంక్షేమ శాఖ మాత్రం అందుకు భిన్నం. నిధులున్నా ఖర్చు చేయడానికి అధికారులకు మనసు రావట్లేదు. గిరిజన సంక్షేమంపై దృష్టి పెట్టడంలేదు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టకుండా కేంద్రమిచ్చిన నిధులను వృథా చేశారు. కూటమి సర్కార్ వచ్చిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. కేంద్రం నుంచి గిరిజన సంక్షేమ శాఖకు సుమారు రూ.500 కోట్లు విడుదలైనా.. ఆ శాఖ అధికారులెవ్వరూ నిధులను గిరిజనుల సంక్షే మానికి విడుదల చేసే ప్రయత్నం చేయడం లేదు. మంత్రి సంధ్యారాణి ఆదేశాలను ఉన్నతాధికారులు ఖాతరు చేయడం లేదంటున్నారు.

**కేంద్రం నుంచి నిధులకు నిర్విరామ కృషి**

కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత గిరిజన సంక్షేమ శాఖకు వచ్చిన నిధులు, ఆర్థిక శాఖలో నిలిచిన నిధులు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై కసరత్తు చేశారు. ఢిల్లీకి అధికారులను పంపి నిధులు రాబట్టేందుకు నిర్విరామ కృషి చేసి, సుమారు రూ.500 కోట్లు రాబట్టారు. ట్రైకార్ ద్వారా పీవీటీజీలకు గత టీడీపీ ప్రభుత్వం 2018–19లోనే రూ.20 కోట్లు రాబట్టింది. వైసీపీ ప్రభుత్వం ఆ నిధులు ఒక్క పైసా ఖర్చు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక శాఖలోనూ ఫైల్ క్లియర్ చేసి పీవీటీజీల అభివృద్ధికి నిధులను రెడీగా ఉంచారు. అయితే వాటిని ఖర్చు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు తయారుచేయడం గానీ, వాటిని అమలు చేయాలన్న ఆలోచన గానీ ఆ శాఖలో ఎవ్వరికీ లేకుండా పోయింది.

**బడ్జెట్ నిధులున్నా..**

స్వయం ఉపాధి పథకాల అమలుకు కూటమి సర్కార్ రూ.170 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. గత ఏడాది ఆ నిధులను వాడుకోలేకపోయారు. ఈ ఏడాది వాడుకోనేందుకు ప్రణాళికలు రూపొందించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో పాటు గిరిజన ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి రూ.200 కోట్లు విడుదలైనా ఖర్చు చేసే పరిస్థితి లేదు. ఆర్టికల్ 275 నిధులు 2017–18లో రాష్ట్రానికి సుమారు రూ.150 కోట్లు విడుదలయ్యాయి. జగన్ సర్కార్ ఆ నిధులను పట్టించుకోలేదు. కూటమి సర్కార్ ఆ నిధులను ఖర్చు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినా.. ఒక్క అడుగు ముందుకు పడలేదు. గిరిజనుల అభివృద్ధికి షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కేంద్రం నుంచి 2018–19లో రూ. 100 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులను గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసే అవకాశమున్నప్పటికీ పట్టించుకోలేదు. పథకాలు అమలు చేస్తే అవినీతి జరుగుతుందంటూ అధికారులు విచిత్ర కారణం చెబుతున్నారు.

**నిధులు ఖర్చు చేస్తే మరిన్ని నిధులు..**

కేంద్రమిచ్చిన గిరిజన సంక్షేమ నిధులు ఖర్చు చేస్తే మన రాష్ట్రానికి మరిన్ని నిధులు విడుదల అయ్యే అవకాశముంది. కూటమి సర్కార్ వచ్చిన మొదట్లో పలు ప్రణాళికలు రూపొందించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కసరత్తు జరిగింది. అయితే అధికారుల బదిలీలతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. గిరిజన సంక్షేమశాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్ అందరూ ఎస్టీ వర్గానికి చెందిన వారైనప్పటికీ గిరిజనులకు న్యాయం జరగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గిరిజనుల సంక్షేమానికి సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేసినప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. మంత్రి, ఉన్నతాధికారుల మధ్య సమన్వయం కొరవడటంతో ఈ శాఖలో అభివృద్ధి నిలిచిపోయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

---

# ఉద్దానంలో ఎలుగుల హల్‌చల్



హరిపురం,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): మందస మండలం నారాయణపురం, పెద్దకేసుపురం, గుజ్జులూరు తదితర గ్రామాల పరిధిలో ఎలుగులు సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఉదయం నారాయణపురానికి చెందిన గౌరకల పాపారావు తోటకు వెళ్తుండగా.. ఒక ఎలుగుబంటి దాడి చేసింది. చేతిలో కర్ర ఉండటంతోపాటు స్థానికులు అక్కడికి చేరుకోవడంతో చిన్నచిన్న గాయాలతో పాపారావు తప్పించుకున్నాడు. బాధితుడ్ని హరిపురం సీహెచ్‌సీకి తరలించగా చికిత్స పొందుతున్నాడు. దాడి అనంతరం స్థానికులు ఆ ఎలుగుబంటిని తరిమేయడంతో తోటల్లోకి వెళ్లిపోయింది. అదే సమయంలో పెద్దకేసుపురం, గుజ్జులూరు తోటల్లో మరో రెండు ఎలుగుబంట్లు వీరంగం సృష్టించాయి. తోటలకు పనులకోసం వెళ్లేవారిపై దాడికి యత్నించాయి. వారంతా కేకలు వేస్తు పరుగులు తీసి తప్పించుకున్నారు. కాగా గత ఏడాది ఎర్రముక్కాం, దున్నూరుతోపాటు వజ్రపుకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎలుగుల దాడిలో పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు గ్రామాల్లో రాత్రీపగలు ఎలుగులు సంచరిస్తుండడంతో ప్రజలు మరింత భయాందోళన చెందుతున్నారు. జీడితోటలు శుభ్రం చేసే పనులకు పగలు కూడా వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి ఎలుగుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# అన్న హత్య నలుగురిలో అవమానిస్తున్నాడని కక్షగట్టిన తమ్ముడు



గజపతినగరం,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): సొంత అన్న ఎప్పటికప్పుడు పదిమందిలో తనను అవమానపరుస్తూ.. కించపరుస్తున్నట్లు భావించిన తమ్ముడు కక్షగట్టాడు. సమయం కోసం చూశాడు. మరొకరి సాయంతో దారికాచి అంతమొందించాడు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బొబ్బిలి డీఎస్పీ భవ్యరెడ్డి విలేకరులకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొత్తబగ్గాం గ్రామానికి చెందిన అన్నదమ్ములైన పసుపురెడ్డి శ్రీను, చంటి కుటుంబాలతో జీవ నం సాగిస్తున్నారు. కొన్నాళ్ల కిందట వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 2న పసుపురెడ్డి శ్రీను, జి.బాషా గ్రామానికి సమీపంలో మద్యం షాపువద్ద మద్యం సేవిస్తున్నారు. అక్కడకు చంటి, మరో వ్యక్తి రామచంద్రుడు వెళ్లారు. మద్యం సేవించిన తరువాత చంటి ఇంటికి వెళ్లి పోయాడు. రామచంద్రుడు అక్కడే ఉన్నాడు. ఆ సమయంలో శ్రీను, రామచంద్రుడి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. శ్రీనును అంతమొందించాలని భావించి న రామచంద్రుడు అదే కోపంతో చంటి వద్దకు వెళ్లాడు. 'మీ అన్నయ్యను చంపే ద్దామని' చెప్పాడు. అప్పటికే శ్రీనుపై కోపంతో ఉన్న తమ్ముడు చంటి అందుకు అంగీకరించి ఇంట్లో ఉన్న కోడి కత్తెను తీసుకొని బయలుదేరారు. ఇద్దరూ గ్రా మంలోకి వచ్చే దారిలో ఓ చోట కాపుకాసారు. అంతలో అటుగా ద్విచక్రవాహనం పై వస్తున్న శ్రీను, భాషాలను అడ్డుకున్నారు. బండి తాళం తీసుకుని శ్రీనుపై ఇద్దరూ దాడి చేశారు. కత్తితో తీవ్రంగా గాయపరిచారు. ప్రాణాలు పోయినట్టు నిర్ధారించుకున్నాక కాలువలోకి నెట్టేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. నిందితులను మెంటాడ రైల్వేగేటు వద్ద పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హత్యపై పసుపురెడ్డి శ్రీను భార్య జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విలేకరుల సమావేశంలో సీఐ రమణ, ఎస్‌ఐ కిరణ్‌కుమార్ నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరమసముద్రం చెరువులో బాలుడి గల్లంతు



**విలపిస్తున్న యువన్ శంకర్ తండ్రి వెంకటేశ్‌ను ఓదారుస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల (ఇన్‌సెట్‌లో) - గల్లంతైన యువకుడు యువన్ శేఖర్**

కుప్పం, సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): హంద్రీనీవా కాలువలో తరలివస్తున్న కృష్ణా జలాలతో నిండుకుండలా తొణికిసలాడుతున్న పరమసముద్రం చెరువులో యువన్ శేఖర్ (17) అనే యువకుడు గల్లంతయ్యాడు. కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య కథనం మేరకు....కుప్పం పురపాలక సంఘం పరిధిలోని పరమసముద్రం గ్రామానికి చెందిన వెంకటేశ్ కుమారుడు యువన్ శేఖర్ శాంతిపురంలో ఐటీఐ చదువుతున్నాడు. మిలాడి ఉన్ నబీ సందర్భంగా కళాశాలకు సెలవు కావడంతో ఉదయం ఈత కొట్టేందుకు పరమసముద్రం చెరువుకు వచ్చాడు. ముగ్గురు స్నేహితులు కలిసి నిండిన చెరువులో సరదాగా ఈత కొడుతూ పోటీలు పడి లోపలివైపు వెళ్లారు.కొంతసేపటికి తిరిగి ఒడ్డుకు చేరుకున్న ఇద్దరు స్నేహితులు యువన్ శేఖర్ బయటకు రాకపోవడంతో అతని తండ్రికి సమాచారం ఇచ్చారు. మరోవైపు సమాచారం అందుకున్న కుప్పం అర్బన్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చెరువు వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రానికి కూడా యువన్ శేఖర్ ఆచూకీ కనిపెట్టలేకపోయారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రెస్కో చైర్మన్ వీజీ.ప్రతాప్, టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ తదితరులు చెరువు వద్దకు చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షించారు.యువన్ శేఖర్ తల్లిదండ్రులను ఓదార్చారు.

# అన్నదాతలకు సిరులు కురిపిస్తున్న బెండ



%కడప సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్):ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాకాలు పంట కింద సాగు చేసిన బెండ అన్నదాతలకు సిరులు కురిపిస్తోంది. ఆశించిన దిగుబడులతో పాటు, మార్కెట్‌లో మంచి ధరలు పలుకుతుంటడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. సిద్ధవటం మండలంలోని ఖాజీపల్లి టక్కోలి, కాకిపల్లె, దేగలవాండ్లపల్లె, పాత టక్కొలు, మంగళవాండ్లపల్లె, కడపాయల్లి, లింగంపల్లె, మాచుపల్లె, తురకపల్లె, మూలవల్లె తదితర గ్రామాలు కూరగాయల పంటల సాగుకు ప్రసిద్ధి. పలు రకాల కూరగాయలను ఇక్కడి రైతులు పండిస్తుంటారు. ఈ ఏడాది పై గ్రామా రైతులు దాదాపు 100 ఎకరాల వరకు బెండ పంటను సాగుచేశారు. ఎకరాకు 4 నుంచి కిలోలు వరకు విత్తనం వాడారు. విత్తనశుద్ధితో పాటు, ఎరువులు, పురుగుమందుల వాడకంతో పాటు సకాలంలో సస్యరక్షణ చర్యలను చేపట్టారు. దీంతో ప్రస్తుతం వంట ఆశించిన దిగుబడులను అందిస్తోంది. మార్కెట్‌లో మంచి ధర పలుకడంతో రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు.

## రైల్వే ప్రయాణికులకో గుడ్‌న్యూస్.. అదేంటో తెలిస్తే..



హైదరాబాద్: సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్):రానున్న దసరా, దీపావళి, ఛట్‌ పండుగల దృష్ట్యా ప్రయాణికుల కోసం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక రైళ్లను నడపడానికి దక్షిణ మధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే రద్దీ నెలకొన్న దృష్ట్యా కొన్ని రైళ్లను సనత్‌నగర్‌-అమ్ముగూడ-మౌలాలీ-చర్లపల్లి మీదుగా మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.%ఇంకా సికింద్రాబాద్ ప్లాట్ ఫాం 10 వైపు 200 కార్ల పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అదనపు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని, టికెట్ కౌంటర్లు, ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా అనే సదుపాయాలు వినియోగంలోకి రాబోతున్నట్లు తెలిపారు.

## ఆస్తి కోసం తండ్రిని చంపిన కసాయి కొడుకు



కల్వకుర్తి/ఉప్పునుంతల,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): ఆస్తి కోసం కన్నతండ్రి ప్రాణాలు తీశాడు ఓ కసాయి కొడుకు. వృద్ధాప్యంలో తండ్రికి తోడుగా ఉండాల్సిన కుమారుడే.. కొట్టి చంపి వాగులో వేసిన ఘటన నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో జరిగింది. వాసవీ నగర్ కాలనీకి చెందిన బాలయ్య(70) తన పొలంలో పని చేసుకుంటుండగా.. అతని కుమారుడు బీరయ్య వచ్చి దాడికి దిగాడు. అనంతరం తండ్రిని తన బావమరిది సాయంతో కారు డిక్కీలో తీసుకెళ్లి డిండి చింతపల్లి బ్రిడ్జి వద్ద దుందుభి వాగులో పడేశాడు. తన అన్న బాలయ్య ఎంతకీ ఇంటికి రాకపోవడంతో అతని ఆచూకీపై తమ్ముడు మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో సీఐ బి. నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి బృందం విచారణ చేపట్టి.. సీసీటీవీ ఫుటేజీ, ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా బీరయ్యను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే మూడు ఎకరాలు అమ్ముకున్న తండ్రి ఉన్న ఒక ఎకరా కూడా అమ్ముకుంటాడనే కోపంతో తండ్రిని చంపానని నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. బాలయ్య కోసం డ్రోన్ కెమెరా, గజ ఈతగాళ్ల సాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా రాత్రి మృతదేహం లభ్యమైంది

## రేపు సంపూర్ణ చంద్రగ్రహణం

**రాత్రి 8:58కి ప్రారంభమై అర్ధరాత్రి 2:25 గంటల వరకు**

**2022 తర్వాత ఎక్కువ సమయం కనిపించే అవకాశం**



%బెంగళూరు,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): ఈ నెల 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. 2022 తర్వాత భారత్ నుంచి అత్యంత ఎక్కువ సేపు కనిపించే సంపూర్ణ చంద్రగ్రహణంగా ఇది నిలవనుందని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే 2018 జూలై 27 తర్వాత భారత్‌లోని అన్ని ప్రాంతాల నుంచి సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని వీక్షించడం ఇదే మొదటిసారి కానుందని పుణెలోని నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న దివ్యా ఒబెరాయ్ చెప్పారు. మళ్లీ ఇలాంటి చంద్ర గ్రహణాన్ని చూడాలంటే 2028 డిసెంబరు 31 వరకూ వేచి చూడాలన్నారు. ఈ నెల 7, 8 తేదీల (ఆది, సోమవారం) మధ్య ఈ సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తుందని వెల్లడించారు.పబ్లిక్ ఔట్‌రీచ్, ఎడ్యుకేషన్ కమిటీ (పీఓఈసీ) విడుదల చేసిన ప్రకటన ప్రకారం... ఆదివారం రాత్రి 8:58 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. రాత్రి 9:57 గంటల నుంచి పాక్షిక దశను గమనించవచ్చు. సంపూర్ణ గ్రహణ దశ రాత్రి 11:01 గంటలకు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇది అర్ధరాత్రి 12:23 గంటల వరకూ కొనసాగుతుంది. అంటే సంపూర్ణ గ్రహణ వ్యవధి దాదాపు 82 నిమిషాలు ఉంటుంది. 8వ తేదీ తెల్లవారుజామున 2:25 గంటలకు చంద్ర గ్రహణం ముగుస్తుంది.

## ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి



సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళా మావోయిస్టు హతమయ్యారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే పక్కా సమాచారంతో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్ బలగాలు కూబింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ ఆపరేషన్ జరుగుతుండగా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందగా, మరికొందరు మావోయిస్టులు తప్పించుకున్నారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి ఒక 303 రైఫిల్, 2 బీజీఎల్స్ లాంచర్లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. తప్పించుకున్న మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## జీఎస్టీ తగ్గినా.. ఆస్పత్రుల్లో రోగులకు ఊరట దక్కేనా?




హైదరాబాద్,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా ప్రజలకు ఆస్పత్రుల ఖర్చులు, మందుల భారం తగ్గించే దిశగా కేంద్రం చర్యలు తీసుకుంది. ఔషధాలపై జీఎస్టీని తగ్గించడంతో దీర్ఘకాలిక జబ్బులతో బాధపడేవారికి ఆర్థిక భారం కొంత తగ్గనుంది. అదే సమయంలో ఆస్పత్రుల్లో అత్యవసర సమయాల్లో వాడే మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్లు, గ్లూకోమీటర్లు, టెస్ట్ స్ట్రిప్‌లపై ప్రస్తుతం ఉన్న 12% జీఎస్టీని కేంద్రం 5 శాతానికి తగ్గించింది. అయితే, ఆస్పత్రుల్లో నిత్యం వినియోగించే ఈ వస్తువులపై జీఎస్టీ భారం తగ్గినప్పటికీ... ఆ ఊరట రోగులకు లభిస్తుందా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఒక రోజు ఐసీయూలో ఉంటే సగటున రూ.30-రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్‌పై 12 శాతం ఉన్న జీఎస్టీ భారాన్ని 5 శాతానికి తగ్గించారు. ఆ మేరకు ఐసీయూలో ఉన్న రోగిపై బిల్లు భారం కూడా తగ్గాలి. కానీ ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు మాత్రం ఇతరత్రా వ్యయాల దృష్ట్యా రోగులకు చార్జీలు పెద్దగా తగ్గబోవని చెప్తున్నారు. ఎవరైనా ఆస్పత్రికి వెళ్తే టెస్టులు చేయకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. డయాగ్నస్టిక్ కిట్లపై 12 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. ఆ మేరకు రోగులపై టెస్టులకయ్యే చార్జీలు తగ్గుతాయా అంటే కచ్చితంగా చెప్పలేమని వరంగల్‌కు చెందిన ఓ ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రి ఎండీ 'ఆంధ్రజ్యోతి'తో పేర్కొన్నారు. మెజార్టీ ప్రైవేటు ఆస్పత్రులు మాత్రం రోగులపై చార్జీల భారంలో ఎటువంటి మార్పు ఉండబోదని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశాయి. మరోవైపు, ప్రస్తుతం ఆరోగ్యంతో పాటు ఫిట్‌నెస్‌పై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన పెరుగుతోంది. దీంతో చిన్న పట్టణాల్లో కూడా హెల్త్ క్లబ్‌లు, ఫిట్‌నెస్ కేంద్రాలు వెలుస్తున్నాయి. వీటికి వెళ్లే వారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. దీన్ని మరింత ప్రోత్సహించాలని మోదీ సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం హెల్త్ క్లబ్‌లు, ఫిట్‌నెస్ సెంటర్లు, యోగా సెంటర్లలో జీఎస్టీని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించిందిఆస్పత్రుల్లో వాడే యంత్రాలు, టెస్టింగ్ కిట్లు, మెడికల్ ఆక్సిజన్‌పై ప్రస్తుతం ఉన్న జీఎస్టీని 12% నుంచి 5 శాతానికి తగ్గించడం గొప్ప నిర్ణయంగా చెప్పాలి. దీంతో కొంతమేరకు రోగులపై భారం తగ్గుతుంది. ఈ ఊరట రోగులకు అందాల్సిందే. అయితే, ప్రైవేటు ఆస్పత్రులు వెంటనే దీన్ని అమలు చేయకపోవచ్చు. కానీ, రాబోయే రోజుల్లో ఆస్పత్రుల మధ్య పోటీ వల్ల అవే చార్జీలను తగ్గించే పరిస్థితులు ఏర్పడతాయి. ఇందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. - డాక్టర్ జీ.వెంకటేశ్వర్లు, ఎండీ, శ్రీరక్ష ఆస్పత్రి, ఖమ్మం

## ఆభా యాప్‌తో తగ్గిన ప్రయాస




మంగళ్‌హాట్‌సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): సర్కారు ఆస్పత్రికి వెళితే ఓపీ కోసం గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడాల్సిన పని లేదు. గతంలో మీకు ఏ సమస్య ఉంది, దానికి ఏ మందులు వాడుతున్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక వేళ ల్యాబ్‌లో ఏవైనా పరీక్షలు చేయించుకుంటే.. ఆ రిపోర్టుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. స్మార్ట్ ఫోన్‌లో ఆయుష్మాన్ భారత్ యాప్(ఆభా యాప్) ఇన్‌స్టాల్ చేసుకుని.. ఆస్పత్రిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు.. చాలా పనులు యాప్‌లోనే అయిపోతాయి. పైగా రోగి ఆరోగ్య చరిత్ర మొత్తం ఒక్క ఐడీలో పొందపరచబడి ఉంటుంది. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వారు సులభంగా వైద్య సేవలు పొందడానికి ఆభా యాప్ ఉపయోగపడుతోంది.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తెలంగాణ వ్యాప్తంగా 102 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆభా యాప్ ద్వారా రోగులకు సేవలందుతున్నాయి. రోగి ముందుగా తన సెల్ ఫోన్ నుంచి ఆధార్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆ వెంటనే క్షణాల్లో హెల్త్ కార్డు జారీ అవుతుంది. దీని ద్వారా ఆయుష్మాన్ భారత్ సేవలు అందులున్న ఏదైనా ప్రభుత్వ ఆస్పత్రికి వెళినపుడు ఓపీ చీటీ కోసం క్యూలైన్‌లో నిలబడాల్సిన అవసరం లేదు. ఓపీ కౌంటర్ వద్ద ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఆభా యాప్‌తో స్కాన్ చేస్తే.. వెంటనే ఓ నంబరు చూపిస్తుంది. ఆ నంబరును ఓపీ కౌంటర్‌లో చెప్పగానే రోగి పేరుతో ఓపీ చీటీ ఇస్తారు. అనంతరం డాక్టర్ వద్దకు వెళ్లాలి. ఒక వేళ ఏవైనా వైద్య పరీక్షలు చేయించుకుంటే.. ఆ రిపోర్టులను ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ అకౌంట్‌కు అనుసంధానం చేస్తారు. దీంతో రిపోర్టుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండదు. డాక్టర్‌ను కలిసి రోగి సెల్‌ఫోన్‌లోని రిపోర్టులను చూపించవచ్చు. లేదా వైద్యుల సెల్‌ఫోన్‌లో రోగి ఐడీ ఆధారంగా రిపోర్టులను పరిశీలించవచ్చు. దీని ద్వారా గంటల తరబడి వేచి ఉండే సమస్యకు స్వస్తి పలికినట్లైంది. అదే విధంగా డాక్టర్ రాసిన మందుల వివరాలు కూడా యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. తద్వారా రోగి ఏ మందులు వాడుతున్నాడన్న సమాచారం కూడా ఉంటుంది. అత్యవసర సమయంలో రోగి లేదా క్షతగాత్రులకు నిర్వహించిన పరీక్షలు, అందుకు సంబంధించిన రిపోర్టులు, చేసిన చికిత్స వివరాలను ఆభా యాప్‌లో తప్పనిసరిగా పొందుపరచాలని నేషనల్ మెడికల్ కమిషన్ ఆదేశించింది. దీంతో యాప్‌లో రోగి సమాచారం మొత్తం నిక్షిప్తమై ఉంటుంది. ప్రాణాపాయ స్థితిలో రోగి ఆస్పత్రికి వచ్చినపుడు ఆభా ఐడీ ద్వారా రోగి ఆరోగ్య వివరాలను డాక్టర్లు తెలుసుకునే వీలుంది. వయసు పైబడిన వారి విషయంలో షుగర్, బీపీ ఇతర వ్యాధులకు సంబంధించిన వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. దీంతో రోగికి ఎలాంటి చికిత్స అందించాలనే దానిపై వైద్యులు ఓ నిర్ణయానికి వస్తారు. డిజిటలైజేషన్ ద్వారా సమయం ఆదా కావడంతో పాటు రోగికి మెరుగైన వైద్యం అందించడంలో ఉపయుక్తంగా ఉంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

## యూరియా కష్టాలు తీరేదెప్పుడో?



మంచిర్యాల,సెప్టెంబర్ 6 (సందేశం టైమ్స్): జిల్లాలో యూరియా కోసం నిరసనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. వానాకాలం సీజన్‌లో వరిసాగుకు సరిపడా నిల్వలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అధికారులు చెబుతున్న ప్రకారం జిల్లాలో సాగుకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంటే రైతులు నిరసనలబాట ఎందుకు పడుతున్నారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. వ్యవసాయశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో యాసంగి సీజన్‌లో యూరియా కొరత తలెత్తలేదు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేటు మార్కెట్‌లోనూ యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉండటంతో ఎక్కడ కూడా రైతులు నిరసనలు తెలిపిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే వానాకాలం సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ సాగు ప్రణాళిక రూపొందించినప్పటికీ యూరియా కొరతతో ఆందోళనలు సాగుతుండటం గమనార్హం.వానాకాలం సీజన్‌కు సంబంధించి పంట సాగు కోసం 28,506 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, 9,082 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,740 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ, 2,245 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 36,500 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ అవసరం ఉంటుంది. ఇప్పటి వరకు 20,222 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరింది. నాటికి మరో 263 మెట్రిక్ టన్నులు జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలు, డీలర్ల వద్ద అందుబాటులో ఉంది. ఇంకా ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మరో 2,995 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండనుంది. విడతల వారీగా జిల్లాకు యూరియా సరఫరా అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.




# క్రీడావార్తలు




## యువీ అంటే ధోనీ, కోహ్లీకి భయం.. అందుకే వెన్నుపోటు: యోగ్‌రాజ్ సంచలన ఆరోపణలు..




డాషింగ్ బ్యాటర్ యువరాజ్ సింగ్ టీమిండియా క్రికెటర్ చరిత్రలో ఓ దిగ్గజ ఆటగాడు. భారత్ టీ-20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. మహేంద్ర సింగ్ ధోనీ తో కలిసి టీమిండియాకు ఎన్నో చారిత్రాత్మక విజయాలు అందించాడు. అయితే యువరాజ్‌కు తగినంత గుర్తింపు రాకపోవడానికి ధోనీనే కారణమని యువరాజ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ తరచుగా ఆరోపిస్తుంటారు.తాజాగా ధోనీతో పాటు విరాట్ కోహ్లీ పై కూడా యోగ్‌రాజ్ సంచలన ఆరోపణలు చేశారు. 'ఒకరు ఎదుగుతుంటే వెన్నుపోటు పొడిచే వారు ఎందరో ఉంటారు. యువరాజ్ సింగ్ అంటే చాలా మంది భయపడ్డారు. తమ స్థానం ఎక్కడ లాగేసుకుంటాడో అని వారికి భయం. యువరాజ్ చాలా గొప్ప క్రికెటర్. అందుకే అతడిని చూసి స్వంత జట్టులోని వారే భయపడి వెన్నుపోటు పొడిచారు. ధోనీతో సహా చాలా మందికి యువీ అంటే భయం' అని యోగ్‌రాజ్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు %'ఇక్కడ నిజమైన స్నేహాలు ఉండవు. డబ్బు, విజయం, పేరు ప్రఖ్యాతలకే విలువ ఎక్కువ. కెరీర్ ఆరంభంలో యువీ అంటే ఎంతో ఇష్టపడిన కోహ్లీ ఆ తర్వాత మారిపోయాడు. కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు యువీకి పెద్దగా అవకాశాలు కల్పించలేదు. కోహ్లీ సపోర్ట్ చేసి ఉంటే యువీ మరింత కాలం ఆడేవాడు' అని యోగ్‌రాజ్ పేర్కొన్నారు అయితే గతంలోనే యువరాజ్ తన తండ్రి వ్యాఖ్యలను ఖండించాడు. ధోనీ, కోహ్లీ తనకు ఎంత సహాయం చేయాలో అంతా చేశారని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

## ముంబైకా రాజా.. రోహిత్ శర్మ కారును చుట్టుముట్టి ఫ్యాన్స్ హంగామా.. వీడియో వైరల్..

టీమిండియా దిగ్గజ ఆటగాడు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా ముంబైలోని వర్లీలో సందడి చేశాడు. గణపతి పూజల కోసం ఓ మండపానికి వెళ్లిన రోహిత్‌ను అతడి అభిమానులు చుట్టుముట్టారు. రోహిత్ కారును కదలనివ్వలేదు. దీంతో రోహిత్ కారు సన్‌రూఫ్ నుంచి బయటకు వచ్చి అభిమానులకు అభివాదం చేశాడు. దీంతో అభిమానులు.. 'ముంబైకా రాజా' అంటూ నినాదాలు చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గత నాలుగు నెలలుగా విశ్రాంతి తీసుకుంటున్న రోహిత్ శర్మ అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఇటీవల బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఫిట్‌నెస్ పరీక్షకు హాజరై పాసయ్యాడు. అంతేకాదు.. గత మూడు నెలల కాలంలో రోహిత్ శర్మ ఏకంగా 20 కిలోల బరువు తగ్గినట్టు కూడా వార్తలు వస్తున్నాయి. రోహిత్ సన్నబడిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి %కాగా, ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే




సిరీస్ రోహిత్ శర్మ భవితవ్యాన్ని నిర్ణయించనుంది రోహిత్ ఆ సిరీస్‌లో అంచనాలకు అనుగుణంగా రాణిస్తే అతడు కొనసాగడంపై ఎలాంటి వివాదమూ ఉండదు. ఒకవేళ ఆ టోర్నీలో గనక రోహిత్ విఫలమైతే 2027 ప్రపంచకప్ జట్టులో రోహిత్ ఉండేది అనుమానంగా మారుతుంది.

## ఆఖరి పోరులో సబలెంక అమందా




న్యూయార్క్: టాప్ సీడ్ అర్యాన సబలెంక, ఎనిమిదో సీడ్ అమంద అనిసిమోవ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ కోసం అమీతుమీ తేల్చుకోనున్నారు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ సబలెంక (బెలారస్) 4-6, 6-4, 6-3తో నాలుగో సీడ్ పెగుల (అమెరికా)పై గెలుపొందింది. మరో సెమీఫైనల్లో లోకల్ స్టార్ అనిసిమోవ 6-7 (4), 7-6 (3), 6-3తో ఫ్లషింగ్ మెడోస్‌లో రెండుసార్లు చాంపియన్‌గా నిలిచిన నవోమి ఒసాక (జపాన్)ను చిత్తు చేసింది. ఈసారి అనిసిమోవ జోరు అలా ఇలా లేదు. క్వార్టర్‌ఫైనల్లో ఆరు గ్రాండ్‌స్లామ్‌ల చాంపియన్, టైటిల్ ఫేవరెట్ స్వియటెక్‌కు షాకిచ్చిన అమెరికా యువ క్రీడాకారిణి సెమీఫైనల్లో..నాలుగు గ్రాండ్‌స్లామ్‌ల విజేత నవోమి ఒసాకాకు ఝలకిచ్చింది. తద్వారా 24 ఏళ్ల అమందా వరుసగా రెండోసారి మేజర్ టోర్నీ తుదిపోరుకు చేరింది. వింబుల్డన్‌లోనూ అనిసిమోవ టైటిల్ ఫైట్‌కు చేరిన విషయం విదితమే. ముఖాముఖి పోరులో సబలెంకపై అనిసిమోవ 6-3తో ఆధిక్యంలో ఉండడం విశేషం. ఈ ఏడాది వింబుల్డన్ సెమీఫైనల్లో సబలెంకపై అమందాదే పైచేయి అయ్యింది. అనిసిమోవా-ఒసాక సెమీస్ తొలి రెండు సెట్లు నువ్వా..నేనా అనేలా సాగాయి. దాంతో రెండు సెట్లూ టై‌బ్రేకర్‌కు వెళ్లాయి. అయితే మొదటి సెట్‌ను ఒసాక సొంతం చేసుకోగా..రెండో సెట్‌ను అనిసిమోవ చేజిక్కించుకుంది. ఈనేపథ్యంలో నిర్ణాయక మూడో సెట్ హోరాహోరీగా సాగుతుందని అంచనా వేశారు. కానీ కీలక తరుణంలో నవోమి చేతులెత్తేసింది. ఫలితంగా ఆఖరి సెట్‌ను అలవోకగా కైవసం చేసుకున్న అనిసిమోవ మ్యాచ్‌ను ముగించేసింది. ఒసాక 15 ఏస్‌లతో విరుచుకుపడగా..అమందా 50 విన్నర్లతో ప్రత్యర్థిని బెంబేలెత్తించింది. ఇక..పెగులకు మరోసారి ఫ్లషింగ్ మెడోస్‌లో నిరాశ తప్పలేదు. గత సంవత్సరం ఫైనల్లోనూ పెగులపై సబలెంక విజయం సాధించడం గమనార్హం. ఈసారి సెమీస్‌లో సబలెంక ఎనిమిది ఏస్‌లు వేస్తే..పెగుల మూడింటికే పరిమితమైంది. ఇద్దరూ చెరో నాలుగు డబుల్‌ఫాల్ట్‌లు చేయగా..43 విన్నర్లతో ప్రత్యర్థిని సబలెంక ఉక్కిరిబిక్కిరి చేసింది.కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్‌కు చేరడం ద్వారా టైటిల్‌పై ఆశలు రేపిన భారత డబుల్స్ ఆటగాడు యుకీ భాంబ్రి ఫైనల్ మాత్రం చేరలేక పోయాడు. ఉత్కంఠ భరితంగా సాగిన పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో భాంబ్రి/మైకేల్ వీనస్ (న్యూజిలాండ్) జోడీ 7-6 (2), 6-7 (5), 4-6తో కుప్‌స్కీ/శాలిసబరీ ద్వయం చేతిలో ఓటమి పాలైంది.

## 176 కి మీ 44 గంటలు



ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన రేసుగా పేరు గాంచిన అల్ట్రా ట్రయల్ డు మోంట్ బ్లాంక్ (యూటీఎంబీ) వరల్డ్ సిరీస్ పరుగును ఆంధ్ర వెటరన్ అథ్లెట్ అల్లంశెట్టి విశ్వభరత్ విజయవంతంగా పూర్తి చేశాడు. పశ్చిమ ఐరోపాలో ఎత్తయిన పర్వత శిఖరమైన మోంట్ బ్లాంక్ మూడు దేశాల సరిహద్దుల నడుమ ఉంటుంది. 2018లో మనాలికి చెందిన షశ్వత్ తర్వాత ఈ రేసు పూర్తి చేసిన రెండో భారతీయుడు భరత్‌నే కావడం విశేషం. ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్‌ల మీదుగా ప్రయాణించిన అనంతరం తిరిగి ఫ్రాన్స్‌లోని చమోనిక్స్‌లో రేసు ముగుస్తుంది. గత నెల 29న జరిగిన 176.5 కిలోమీటర్ల రేసును విశ్వభరత్ 44 గంటల 29 నిమిషాల్లో పూర్తి చేశాడు. రేసును 46 గంటల 45 నిమిషాల్లో పూర్తి చేయాల్సి ఉండగా నిర్దిష్ట సమయం కంటే ముందే భరత్ గమ్యానికి చేరుకొని, ఈ ఘనత సాధించిన రెండో భారతీయుడిగా ఖ్యాతి గడించాడు. ప్రాణ వాయువు తక్కువగా ఉండే ఎత్తయిన పర్వత శ్రేణులు, తీవ్రమైన గాలులు, శీతల వాతావరణం, ప్రతికూల పరిస్థితులను తట్టుకొని భరత్ ఈ రేసును ముగించాడు. రేసు మధ్యలో 81వ కి.మీ దగ్గర భరత్‌కు విపరీతమైన కాళ్ల నొప్పి వచ్చినా పట్టుదలతో పరుగును పూర్తిచేశాడు. ఫ్రాన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న భరత్ స్వస్థలం గుంటూరు. కొవిడ్ లాక్‌డౌన్‌లో భరత్‌కు పరుగుపై ఆసక్తి కలగగా 2022 నుంచి ప్రొఫెషనల్ రన్నర్‌గా రేసుల్లో పాల్గొనడం ప్రారంభించాడు. 110 కిలోమీటర్ల యూటీఎంబీ వరల్డ్ సిరీస్ రేసులో ప్రతిభ ఆధారంగా ఈ 176 కిలోమీటర్ల రేసుకు అర్హత సాధించాడు. ఈ రేసుకు అర్హత సాధించడమే అత్యంత క్లిష్టమైన విషయమని విశ్వభరత్ చెప్పాడు. రెండేళ్ల ముందునుంచే పలు క్వాలిఫయింగ్ ట్రయల్ రేసులను నిర్వహిస్తారని, అర్హత పాయింట్ల ఆధారంగా రన్నర్లకు ప్రధాన రేసుకు ఎంట్రీ లభిస్తుందని తెలిపాడు.

## యు ముంబా చేతిలో బుల్స్ చిత్తు



ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)లో భాగంగా ఇక్కడ జరిగిన పోరులో యు ముంబా ఘనవిజయం సాధించింది. శుక్రవారం నాటి తొలి మ్యాచ్‌లో యు ముంబా 48-28తో బెంగళూరు బుల్స్‌ను చిత్తుచేసింది. ఈ సీజన్‌లో బెంగళూరుకిది వరుసగా మూడో ఓటమి. మ్యాచ్ ప్రారంభం నుంచే యు ముంబా ఆటగాళ్లు రైడింగ్, టాకిలింగ్‌లో వరుస పాయింట్లతో దూసుకెళ్లారు. ప్రథమార్ధంలో ముంబా రైడర్ అజిత్ చౌహాన్ అద్భుతమైన రైడ్‌లో ఒకేసారి ఆరు పాయింట్లు రాబట్టాడు. ఈ సీజన్‌లో ఒక రైడ్‌లో అత్యధిక పాయింట్లు రాబట్టిన రైడర్‌గా అజిత్ రికార్డు నెలకొల్పాడు. అజిత్ మొత్తంగా 13 పాయింట్లు సాధించాడు. ప్రథమార్ధాన్ని 29-12తో ముగించిన ముంబా.. ద్వితీయార్ధంలోనూ జోరు కొనసాగించింది. చివర్లో ముంబాను ఆలౌట్ చేసే అవకాశాలొచ్చినా బుల్స్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 37-32తో యూపీ యోధాస్‌పై గెలుపొందింది.

## అమ్మాయిలు అదిరేలా



హాంగ్జౌ (చైనా): ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో సొంతగడ్డపై భారత పురుషుల జట్టు సత్తా చాటుతుంటే.. ఇదే జోరులో విదేశీ గడ్డపై మన అమ్మాయిలూ అదరగొడుతున్నారు. మహిళల ఆసియా కప్‌ను భారత జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. పూల్-బిలో భాగంగా శుక్రవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో భారత్ 11-0తో థాయ్‌లాండ్‌ను చిత్తుగా ఓడించింది. ఉదితా దుహాన్ (30వ, 52వ), డంగ్ డంగ్ (45వ, 54వ) చెరో రెండు గోల్స్‌తో విజృంభించగా.. ముంతాజ్ (7వ), సంగీతా కుమారి (10వ), నవ్‌నీత్ కౌర్ (16వ), లాల్‌రేమ్‌సియామి (18వ), సుమన్ దేవి (49వ), షర్మిలా దేవి (57వ), రుతజా పిసల్ (60వ) తలో గోల్ కొట్టారు. భారత్ తన రెండో మ్యాచ్‌ను శనివారం జపాన్‌తో ఆడనుంది.

# బిజినెస్



## భారీగా పెరిగిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




%దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 6న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 07, 630కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 660కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 07, 780కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 810కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 07, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 98, 660కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## హెచ్‌ఏఎల్‌కు తేజస్ యుద్ధ విమాన ఫ్యూజ్‌లేజ్




: దేశీయంగా అభివృద్ధి చేస్తున్న తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్ ఏంకే 1ఏకి సంబంధించి రెండో సెంటర్ ఫ్యూజ్‌లేజ్ (ప్రధాన క్యాబిన్)ను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)కు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న వేమ్ టెక్నాలజీస్ అందజేసింది. దేశీయ ఏరోస్పేస్ రంగంలో స్థానికంగా ఉన్న కంపెనీల ప్రాధాన్యం పెరుగుతుందనేందుకు ఇది సంకేతం. ఈ ఏడాది ఆరంభంలో హెచ్‌ఏఎల్‌కు ఎల్ అండ్ టీ.. కోయంబత్తూర్‌లోని తన ప్లాంట్ నుంచి ఏంకే 1ఏ కోసం వింగ్ అసెంబ్లీసను అందించింది. తాజాగా వేమ్ టెక్నాలజీస్ ఫ్యూజ్‌లేజ్‌ను అందించటం విశేషం. గడచిన మూడేళ్ల కాలంలో విమానాలకు సంబంధించి కీలక కాంపోనెంట్లు, కాంప్లెక్స్ సిస్టమ్స్ కోసం దేశీయ కంపెనీలకు హెచ్‌ఏఎల్ దాదాపు రూ.13,763 కోట్ల విలువైన కాంట్రాక్టులను అందించింది.

## కేవీబీ వడ్డీ రేట్ల తగ్గింపు




న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) వడ్డీ రేట్లను తగ్గించింది. నిధుల సమీకరణ వ్యయ ఆధారిత వడ్డీ రేటు (ఎంసీఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు (0.10 శాతం) తగ్గించినట్లు ప్రకటించింది. అన్ని కాలపరిమితుల రుణాలకు ఇది వర్తిస్తుందని తెలిపింది. దీంతో ఏడాది కాలవ్యవధి కలిగిన ఆటో, వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లు 9.55 శాతం నుంచి 9.45 శాతానికి తగ్గగా నెల, మూడు, ఆరు నెలల కాలానికి సంబంధించిన వడ్డీ రేట్లు 9.3 శాతం నుంచి 9.45 శాతం మధ్యన ఉంటాయని పేర్కొంది. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 7 నుంచి అమల్లోకి వస్తాయని కేవీబీ వెల్లడించింది.

## ఆటుపోట్ల ట్రేడింగ్‌లో సెన్సెక్స్ నిఫ్టీ చెరోదారి

ముంబై: తీవ్ర ఆటుపోట్ల మధ్య సాగిన ట్రేడింగ్‌లో శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ చెరోదారిలో ముగిశాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో షేర్లు అందించిన లాభాలను ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లు తుడిచిపెట్టాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 715 పాయింట్ల మేరకు ఊగిసలాడి ఒక దశలో 80,321.19 పాయింట్ల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. చివరికి 7.25 పాయింట్ల నష్టంతో 80,710.76 వద్ద ముగిసింది. నిఫ్టీ మాత్రం 6.70 పాయింట్ల లాభంతో 24,741 వద్ద ముగిసింది. వారం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటే సెన్సెక్స్ 901.11 పాయింట్లు, నిఫ్టీ 314.15 పాయింట్లు లాభపడ్డాయి. శుక్రవారం ఈక్విటీ మార్కెట్ ఎలాంటి మార్పు లేకుండా తటస్థంగానే ముగిసినప్పటికీ ఇంట్రాడే కనిష్ఠ స్థాయిల నుంచి రికవరీ సాధించడం స్వల్ప సానుకూలతను సూచిస్తోందని విశ్లేషకులంటున్నారు%అదానీ పవర్ షేర్ల విభజన: అదానీ పవర్ తన షేర్లను 1:5 నిష్పత్తిలో విభజించనుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాటాదారులు షేర్ల విభజనకు ఆమోదం తెలిపారని రెగ్యులేటరీ సంస్థలకు పంపిన సందేశంలో అదానీ పవర్ తెలిపింది.

## జోరుగా తయారీ జీఎస్‌టీ తగ్గించిన నేపథ్యంలో పండగ సీజన్ గిరాకీపై భారీ అంచనాలు





న్యూఢిల్లీ: జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో ఈసారి పండగ సీజన్‌లో వస్తు గిరాకీ భారీగా పెరగవచ్చని కంపెనీలు ఆశాభావంగా ఉన్నాయి. ఊపందుకోనున్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా కంపెనీలు, ముఖ్యంగా కార్లు, ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల సంస్థలు తయారీని 25 శాతం వరకు పెంచినట్లు తెలిసింది. వస్తువుల తయారీకి అవసరమైన విడిభాగాల సమీకరణను సైతం గణనీయంగా పెంచాయి. తగ్గించిన జీఎస్‌టీ రేట్లు దుర్గా నవరాత్రుల ప్రారంభ రోజు (ఈ నెల 22) నుంచి అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పుంజుకోనున్న వస్తు గిరాకీ క్రిస్మస్ వరకు కొనసాగవచ్చని వ్యాపారులు భావిస్తున్నారు. సాధారణంగా కంపెనీలు పండగ సీజన్ కోసం ఆగస్టు–సెప్టెంబరులోనే ఉత్పత్తి పెంచుతాయి. అక్టోబరు–డిసెంబరు కాలంలో తమ పూర్తి తయారీ సామర్థ్యంలో 50–70 శాతాన్ని మాత్రమే వినియోగించుకుంటాయి. అధిక గిరాకీకి అనుగుణంగా సరఫరా చేసేందుకు ఈసారి ఏడాది చివరి వరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 శాతం ఉపయోగించుకోవాల్సి రావచ్చని చాలావరకు కంపెనీలు భావిస్తున్నాయి.ప్రస్తుతం మార్కెట్లో 32 అంగుళాల కంటే అధిక సైజున్న టీవీలకే డిమాండ్ అధికంగా ఉంది. అన్ని సైజుల టీవీలు, ఏసీలు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్‌వాషర్లపై జీఎస్‌టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. దీంతో బడా సైజు టీవీల ధరలు కనీసం రూ.2,000 తగ్గవచ్చన్న అంచనాలున్నాయి. కాబట్టి, ఈ పండగ సీజన్‌లో వీటి విక్రయాలు ఊపందుకోవచ్చన్న అంచనాలున్నాయి. భారీ టీవీల స్టాక్‌ను ఇప్పటికే సిద్ధం చేసుకున్న కంపెనీలు వచ్చే 2–3 నెలల్లో భారీగా లబ్ధి పొందనున్నాయని హాయర్ అప్లయెన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ఎస సతీశ్ అన్నారు. 32 అంగుళాల నుంచి అధిక సైజుకు మారాలనుకునే వారి కొనుగోళ్లు భారీగా పెరగవచ్చని, ఈ నేపథ్యంలో 43 అంగుళాలు, ఆపై సైజు టీవీల ఉత్పత్తిని 20 శాతం పెంచినట్లు ఆయన చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుతో తమ టీవీల ధరలను 8–10 శాతం మేర తగ్గించనున్నట్లు సోనీ ఇండియా తెలిపింది. రేట్ల తగ్గుదలతో డిమాండ్ 10 శాతం మేర పెరగవచ్చని కంపెనీ ఎండీ సునీల్ నయ్యర్ అన్నారు.సాధారణంగా ఏసీల విక్రయాలు ఫిబ్రవరి నుంచి ఊపందుకుంటాయి. వీటిపై జీఎస్‌టీ గణనీయంగా తగ్గడంతో కస్టమర్లు ఈ పండగ సీజన్‌లోనూ ఏసీ కొనుగోళ్లకు ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు ఆశాభావంతో ఉన్నాయి.ప్రస్తుతం అన్ని కార్లపై జీఎస్‌టీ 28 శాతంగా ఉంది. కాగా, 4 మీటర్లలోపు వాహనాల విభాగంలో 1200 సీసీ వరకు పెట్రోల్ కార్లు, 1500 సీసీ వరకు డీజిల్ కార్లపై జీఎస్‌టీని 18 శాతానికి తగ్గించారు. దీంతో పండుగ సీజన్‌లో చిన్న కార్లు, హ్యాచ్‌బ్యాక్‌లు, కాంపాక్ట్ ఎస్‌యూవీల కొనుగోళ్లు అనూహ్యంగా పెరగవచ్చని వాహన తయారీ సంస్థలు భావిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా కంపెనీలు ఈ మోడళ్ల ఉత్పత్తిని ఇప్పటికే పెంచినట్లు తెలుస్తోంది. పన్ను భారం తగ్గడంతో చిన్న, హ్యాచ్‌బ్యాక్ కార్ల విక్రయాలు 10 శాతం వరకు పెరగవచ్చని, ఈ ఏడాది ఇండస్ట్రీ విక్రయాల వృద్ధి 7–8 శాతానికి పెరగవచ్చని మారుతి సుజుకీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ అన్నారు. జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణతో కార్ల డిమాండ్ ఒక్కసారిగా పెరగనుందని, అధిక గిరాకీ వచ్చే రెండు నెలలపాటు కొనసాగవచ్చని సిట్రోయెన్ కార్ల విక్రయ కంపెనీ స్టెల్లాంటిస్ ఇండియా ఆటోమోటివ్ (బ్రాండ్స్) విభాగ డైరెక్టర్ కుమార్ ప్రియేష్ అన్నారు.

## మస్క్‌కు టెస్లా ట్రిలియన్ డాలర్ల ఆఫర్




వాషింగ్టన్: అమెరికన్ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా సారథి ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే నం.1 ధనవంతుడన్న విషయం తెలిసిందే. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. శుక్రవారం నాటికి ఆయన సంపద విలువ 378 బిలియన్ డాలర్లు. అంటే, 37,800 కోట్ల డాలర్లు. మన కరెన్సీలో రూ.33.26 లక్షల కోట్ల పైమాటే. తాజాగా ఈ కుబేరుడికి ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్ (లక్ష కోట్ల డాలర్ల సంపద కలిగిన వ్యక్తి)గా అవతరించే ఆఫర్ దక్కింది. వివరాల్లోకి వెళ్తే.. టెస్లా బోర్డు మస్క్‌కు భవిష్యత్‌లో ట్రిలియన్ డాలర్ల విలువ చేసే పనితీరు ఆధారిత భారీ పారితోషిక ప్యాకేజీని ఆఫర్ చేసింది. ప్రపంచ కార్పొరేట్ రంగంలో ఇప్పటివరకిదే అతిపెద్ద ప్యాకేజీ. బీవైడీ, ఇతర చైనా కంపెనీల నుంచి పోటీ తట్టుకోలేక విక్రయాలు భారీగా తగ్గి డీలాపడిన టెస్లా.. ఈ ప్యాకేజీలో భాగంగా మస్క్‌కు అత్యంత భారీ లక్ష్యాలను నిర్దేశించింది.కంపెనీ మార్కెట్ విలువను (క్యాపిటలైజేషన్) ప్రస్తుత 1.12 ట్రిలియన్ డాలర్ల నుంచి 8.5 ట్రిలియన్ డాలర్ల (8.5 లక్షల కోట్ల డాలర్లు) స్థాయికి చేర్చడం, కంపెనీ కార్ల వార్షిక విక్రయాలను గత ఏడాదిలో నమోదైన 20 లక్షల లోపు యూనిట్ల నుంచి 2 కోట్ల యూనిట్లకు పెంచడం, రోబో ట్యాక్సీలు, హ్యూమనాయిడ్ రోబోల అమ్మకాలను 10 లక్షల యూనిట్లకు పెంచడం అందులో ప్రధానమైనవి.లక్ష్యాలన్నింటినీ చేరుకుంటేనే,ప్యాకేజీలో భాగంగా ఆఫర్ చేసిన 42.37 కోట్ల కంపెనీ షేర్లు మస్క్‌కు దక్కుతాయి. ప్రస్తుతం వాటి విలువ 8,780 కోట్ల డాలర్లు. పదేళ్లలో కంపెనీ మార్కెట్ విలువ 8.5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరితే ఆయన వాటా షేర్ల మొత్తం విలువ ట్రిలియన్ డాలర్లు దాటనుంది. ఈ ప్యాకేజీ ప్రయోజనాలు పూర్తిగా దక్కాలంటే, మస్క్ కంపెనీలో కనీసం ఏడున్నరేళ్లు కొనసాగాలి.

## వేదాంత చేతికి జేపీఎల్




న్యూఢిల్లీ: జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్) దివాలా పరిష్కార ప్రక్రియ కొలిక్కి వచ్చిన సూచనలు కనిపిస్తున్నాయి. కంపెనీ రుణ దాతల కమిటీ (సీఓసీ) శుక్రవారం నిర్వహించిన చాలెంజ్ బిడ్డింగ్‌లో జేఏఎల్ ఆస్తులకు రూ.17,000 కోట్లు చెల్లించేందుకు అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంత గ్రూప్ బిడ్ దాఖలు చేసింది. అదానీ గ్రూప్ ఆఫర్ చేసిన రూ.12,505 కోట్ల కంటే ఇది రూ.4,495 కోట్లు ఎక్కువ. సీఓసీ ఈ బిడ్‌ను ఆమోదిస్తే జేఏఎల్ ఆస్తులు వేదాంత గ్రూప్ పరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాదాపు రూ.57,185 కోట్ల అప్పుల్లో ఉన్న జేఏఎల్.. రియల్టీ, సిమెంట్, పవర్, హోటల్స్, రహదారుల నిర్మాణ వ్యాపారాల్లో ఉంది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006